ప్రజాశక్తి

బుధవారం 7 ఆగస్టు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వై.ఎస్.జగన్

చంద్రబాబు తప్పుడు సంప్రదాయానికి తెర తీశారు

మాజీ సిఎం వై.ఎస్.జగన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ఒక తప్పుడు సంప్రదాయానికి చంద్రబాబు తెర తీశారని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి విమర్శించారు. వైసిపి శ్రేణులపై దాడులు, హత్యలు సరికాదన్నారు. ఇది మంచి పద్ధతికాదన్నారు. ఈనెల 3వ తేదీ రాత్రి పెనుగంచిప్రోలు మండలం కొణకంచి క్రాస్ రోడ్డు వద్ద టిడిపి శ్రేణుల దాడిలో తీవ్రంగా గాయపడిన జగ్గయ్యపేట మండలం నవాబ్‌పేటకు చెందిన వైసిపి సీనియర్ నాయకుడు గింజుపల్లి శ్రీనివాసరావును, మరో ఇద్దరు కార్యకర్తలు డేరంగుల గోపి, దేవిశెట్టి రామకష్ణను మంగళవారం మాజీ సిఎం జగన్ పరామర్శించారు. దాడి జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, తానున్నానని, పార్టీ తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధితులకు అండగా ఉండాలని స్థానిక నేతలకు సూచించారు. అనంతరం ఆస్పత్రి వద్ద జగన్ మీడియాతో మాట్లాడుతూ నవాబ్‌పేట వద్ద ఓ పథకం ప్రకారం సుమారు 20 మంది కర్రలతో దాడి చేసి కొట్టారన్నారు. దాడులను గవర్నర్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎంఎల్‌సిలు మొండితోక అరుణ్ కుమార్, ఎండి.రుహుల్లా, మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, వైసిపి నేతలు దేవినేని అవినాష్, షేక్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజికి వరద!

- అర్ధరాత్రికి లక్ష క్యూసెక్కులు రావొచ్చని అంచనా
- క్రమంగా 3 లక్షలకు పెరిగే అవకాశం
- విఎంసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచన

ప్రజాశక్తి - విజయవాడ : ఎగువ ప్రాంతంలోని ప్రాజెక్టుల నుండి వస్తున్న నీటితో కృష్ణానదికి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం అర్ధరాత్రి ప్రకాశం బ్యారేజికి లక్ష క్యూసెక్కుల నుండి మూడు క్యూసెక్కుల వరకు వరద నీరు వచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. పులచింతల ప్రాజెక్టు నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో అర్ధరాత్రి సమయానికి ఆ నీరు ప్రకాశం బ్యారేజికి వచ్చే అవకాశం ఉంది. వరద నీరు క్రమంగా మూడు లక్షల క్యూసెక్కులకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 23,650 క్యూసెక్కుల నీరు ఉండగా, ప్రధాన కాల్వలకు 13,370 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యారేజి వద్ద 10.6 అడుగుల నీటి మట్టం ఉంది. పులిచింతల నుంచి వరద వస్తున్న నేపథ్యంలో అర్ధరాత్రి తర్వాత 10 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని కృష్ణా సెంట్రల్ రివర్ కన్జర్వేటర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణారావు తెలిపారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : విఎంసి కమిషనర్

కృష్ణానదికి వరద హెచ్చరిక కారణంగా ముందు జాగ్రత్తగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థలో 3 షిఫ్ట్‌లలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజికి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు అధికంగా వస్తున్న కారణంగా కష్ణానది లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ముంపు ప్రభావిత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలన్నారు. పులిచింతల ప్రాజెక్ట్‌లో ఏర్పడిన సాంకేతిక ప్రమాదదం కారణంగా వరద నీరు ప్రకాశం బ్యారేజికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఎవైనా సమస్యలు ఎదురైతే నేరుగా వాట్సప్ నెం 8181960909, ల్యాండ్ లైన్ నెం. 0866-2427485, 0866-2424172 లకు కాల్స్ చేసి తెలియజేయాలని సూచించారు.

కమిషనరేట్లో 35 మంది సిఐల బదిలీ

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ పోలీసు కమిషనరేట్లో 35 మంది సిఐలను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూరల్‌లో ఉన్న పలువురు సిఐలను ఏలూరు రేంజ్‌కు సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే కీలకమైన విజయవాడ కమిషనరేట్ పరిధిలోని ఫోర్ టౌన్ (సూర్యారావుపేట) పోలీస్‌స్టేషన్ సిఐగా ఎస్‌కె అహ్మద్ ఆలీ, కృష్ణలంక సిఐగా ఎస్ఎస్ఎస్‌వి నాగరాజు, సత్యనారాయణపురం సిఐగా బాల రాజాజీని నియమిస్తూ నగర పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. టుటౌన్ సిఐగా ఎస్ చిన కొండలరావు, నాల్గువ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిఐగా ఎన్ మురళీకృష్ణ, టు టౌన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిఐగా వై సత్యరమేష్, సిసిఎస్ విజయవాడ ఎం రామ్‌కుమార్, సిసిఎస్ విజయవాడ కె శ్రీనివాసకుమార్, కమిషనర్స్ విజయవాడకు పి చంద్రశేఖరరావు, వన్ ట్రాఫిక్ పిఎస్‌కు ఎ ఉమామహేశ్వరరావు, ఇబ్రహీంపట్నంనకు ఎ చంద్రశేఖర్‌లను బదిలీ చేశారు. మిగిలిన సిఐలను ఏలూరు రేంజ్‌కు సరెండర్ చేశారు.

ఖరీఫ్‌లో పెరిగిన వరి సాగు

- జూలై ఆఖరుకు 98,390 హెక్టార్లలో సాగు
- గత ఏడాదికన్నా 9,286 హెక్టార్లలో అధికం
- ఈ క్రాప్ నమోదులో జాప్యం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఈ ఖరీఫ్ సీజన్‌లోనూ కృష్ణాడెల్టాలో రైతులు అత్యధికంగా వరి సాగుకే మొగ్గు చూపారు. వాతావరణం అనుకూలించడంతో జూలై నెలాఖరుకు గత ఏడాదికన్నా వరి విస్తీర్ణం 9,286 హెక్టార్లు పెరిగింది. మార్కెటింగ్ ఒడిదుడుకులతో. ఇతర పంటల సాగుకు రైతులు వెనుకంజ వేస్తున్నారు. అయితే పంటల సాగుకు సంబంధించి ఈ ఏడాది ఈక్రాప్ నమోదులో జాప్యం జరుగుతోందని రైతులు చెబుతున్నారు.

కృష్ణాజిల్లా డెల్టా ప్రాంతంలోని అత్యధిక విస్తీర్ణంలో వరి మినహా ఇతర పంటలు సాగు చేసే అవకాశం ఉండదు. దీనికితోడు ఇతర పంటలను ప్రకటించిన కనీస మద్దతు ధరకు సేకరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చెరకు సాగు గిట్టుబాటవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చెరకు సాగును మానుకున్నారు. ఈనేపథ్యంలోనే వరిసాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో 1,65,789 హెక్టార్లలో ఖరీఫ్ వరి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా. గత ఏడాది జూలై నెలాఖరుకు 89,104 హెక్టార్లు వరి సాగవ్వగా, ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం పెరిగింది. 98,390 హెక్టార్లలో సాగు పూర్తయింది. కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ తదితర మండలాల్లోని కాల్వల శివారు ప్రాంతాల్లో ఆగస్టు, సెప్టెంబర్ మొదటి వారానికి నాట్లు పూర్తవుతాయి. ఈనేపథ్యంలో వరి సాధారణ విస్తీర్ణానికి మించి సాగవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ క్రాప్‌లో జాప్యం

ఖరీఫ్ సీజన్‌లో పంటలు వరదలు, తుపానుల బారిన పడుతున్నాయి. నష్టపోయిన పంటలకు పరిహారం, బీమా చెల్లింపులకు, పంటల సేకరణకు ఈ క్రాప్ నమోదును, ఆ తర్వాత ఇ కెవైసిలను ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. క్షేత్రస్థాయిలో పంట సాగు పూర్తయిన వెంటనే సదరు రైతు పంట వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయాలి. అయితే ప్రభుత్వాలు ఈ క్రాప్ నమోదును ఆలస్యం చేస్తున్నాయి. జూన్ నెలాఖరు నుంచి వరి నాట్లు మొదలవ్వగా ఆగస్టులో ఈ క్రాప్ నమోదు ప్రారంభించారు. ఈక్రమంలోనే సాగు మొదలైన పంటలకు సంబంధించి వెంటనే ఈ క్రాప్ నమోదును చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

కృష్ణాలో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం ఇలా

పంట	సాగు విస్తీర్ణం హెక్టార్లలో	2023-24 హెక్టార్లలో	2024-25 హెక్టార్లలో
వరి	1,65,789	89,104	98,390
మొక్కజొన్న	112	03	49
కంది	13	0	0
మినుము	1135	01	101
పెసలు	04	0	0
ఉలవలు	02	0	0
వేరుశనగ	765	0	0
చెరకు	4,310	1,082	1313
పత్తి	300	0	19
మొత్తం	1,72,435	90190	99872

పవిత్ర సంగమం అభివృద్ధికి చర్యలు

మంత్రి ఆనం వెల్లడి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పవిత్ర సంగమ ప్రాంత అభివద్ధికి గతంలో ఏవిధంగా నిధులు కేటాయించారో అదేవిధంగా నిధులు కేటాయించి సంగమ ప్రాంతాన్ని అభివద్ధి చేస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. పవిత్ర సంగమ ప్రాంతాన్ని మంగళవారం మంత్రి ఆనంతోపాటు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర సంగమాన్ని పవిత్రంగా ఉంచాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అభివద్ధి చేసి నిత్య హారతులను ఏర్పాటు చేస్తే, జగన్మోహన్ రెడ్డి నిత్య హారతులను తీసివేసి పవిత్ర సంగమాన్ని అపవిత్రం చేశారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ ఉదయం తన కార్యాలయం వద్దకు చేరుకొని పవిత్ర సంగమ ప్రాంతానికి పూర్వవైభవం తేవాలని కోరారని తెలిపారు.

పవిత్ర సంగమాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి, ఎంఎల్ఎ కృష్ణ ప్రసాద్

ప్రభుత్వ ప్రాధాన్యతలపై అవగాహన అవసరం : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలపై అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. మంగళవారం కలెక్టర్... జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. సోమవారం సిఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో చర్చించిన కీలక అంశాలతోపాటు ఉప ముఖ్యమంత్రి చేసిన సూచనలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, గ్రామీణాభివద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, సహజ వనరులు, సంక్షేమం, గహ నిర్మాణం.. ఇలా శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో భవిష్యత్తు ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడారు. లక్ష్యాలకు అనుగుణంగా ఖరీఫ్-2024లో వివిధ పంటల సాగు విస్తీర్ణం ఉండేలా చూడాలన్నారు. సెప్టెంబర్ 15 నాటికి ఈ-పంట బుకింగ్‌ను పూర్తిచేయాలన్నారు. 100 శాతం సీసీఆర్‌సీ కార్డులు పంపిణీని పూర్తిచేయాలని, రుణాలు అందేలా చూడాలన్నారు. ఈసమావేశంలో పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, సీపీవో వై.శ్రీలత, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్‌యాదవ్, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎస్‌వో జి.మోహన్‌బాబు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి పాల్గొన్నారు.

అభివృద్ధిలో కాంట్రాక్టర్ల పాత్ర కీలకం : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరాభివద్ధిలో కాంట్రాక్టర్ల పాత్ర ఎంతో కీలకమైనదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగరంలోని విఎంసి ప్రధాన కార్యాలయం నూతన భవనంలోని మీటింగ్ హాల్లో మంగళవారం కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోడ్లో, విజయవాడ అభివద్ధి పనుల్లో వారి సహకారం, భాగస్వామ్యం, బాధ్యత కనిపిస్తోందన్నారు. ఏ పని చేసినా నాణ్యత ప్రమాణాలతో చేయాలన్నారు. ముందుగా కాంట్రాక్టర్లు కమిషనర్ ధ్యానచంద్రకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో విఎంసి చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావు, సూపరిండెంటింగ్ ఇంజినీర్లు నరసింహమూర్తి, రామ్మోహన్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **REBBU KOTESWARA RAO** (Old Name), S/o **PEDDA NAGESWARA RAO**, resident of D.No:10-259/4 Prathiba College Road, Nadimi Tiruvuru NTR-521235 A.P I have Changed my name as **REBBU PEDDA KOTESWARA RAO** (New Name), S/o **PEDDA NAGESWARA RAO** Hereafter my name is known as **REBBU PEDDA KOTESWARA RAO** (New Name), S/o **PEDDA NAGESWARA RAO.**

అల్ట్రాటెక్ మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: అల్ట్రాటెక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సోమవారం రాత్రి మరణించిన గోపీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య అందజేశారు. మండలంలోని బూదవాడ గ్రామంలో గత నెలలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడిన గుగులోతు గోపి నాయక్ సోమవారం రాత్రి మరణించాడు. గోపీ నాయక్ మృతదేహాన్ని ఎంఎల్‌ఎ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల చెక్కును అందజేశారు.



చెక్కు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య

ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా పామర్రు మండలం నిమ్మకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఏడో తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దాసరి వెంకట రాజేశ్వరరావును మంగళవారం కోర్టులో హాజపరిచారు. పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల ఒకటో తేదీన ఆ బాలికపై రాజేశ్వరరావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన వెంటనే ఆ బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. ఈ ఘటనపై అదే రోజున తల్లిదండ్రులు పామర్రు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసుల విచారణ జరిపారు. పలువురు విద్యార్థినుల పట్ల ఆ ఉపాధ్యాయుడు గతంలోనూ అసభ్యంగా ప్రవర్తించినట్లు తేలింది. విద్యాశాఖ అధికారులు కూడా విచారణ జరిపి డిఇఒ తాహెరా సుల్తానాకు నివేదిక అందజేశారు. దీంతో అతడిని డిఇఒ సస్పెండ్ చేశారు.

విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను కాపాడాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లు, గురుకులాలు, స్కూళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 37/2024 ఇన్ ఐ.ఎ. నెం. 574/2014 ఇన్ ఓ.యస్. నెం. 95/2014

బిట్వీన్ :
పుప్పాల నారాయణరావు .... పిటీషనర్/ప్లెయింటిఫ్
మరియు
దేవరకొండ నాగమణి & అదర్స్
..... రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్
టు : రెస్పాండెంట్స్ -2 & 4
ఆర్2) బొల్లిముంత రజని, భర్త : శ్రీనివాసరావు, తండ్రి : పిచ్చేశ్వరరావు, కేరాఫ్ సిహెచ్.రాజశంకర్, టోనిమా టవర్స్, ఫ్లాట్ నెం.ఎఫ్-1/3, కాన్వెంట్ ఎదురుగా, పటమట, విజయవాడ-8.
ఆర్4) పాలేటి దుర్గాప్రసాద్, తండ్రి : సూర్యనారాయణ, డోర్ నెం. 21-10/3-61, శ్రీనగర్ కాలనీ, 2వ లైను, సత్యనారాయణపురం, విజయవాడ-11.

పై నెంబరు ఐ.ఎ. 37/2024 ఇన్ ఐ.ఎ. 574/2014 ఇన్ ఓ.యస్. 95/2014లో 2 మరియు 4వ రెస్పాండెంట్స్/ డిఫెండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం ది. 14-8-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 14-8-2024
మచిలీపట్నం.
ది.5-8-2024
సోడిశెట్టి బాలాజీరావు,
పిటీషనర్/ ప్లెయింటిఫ్ తరపున న్యాయవాది,

వేలం ప్రకటన
In the court of the Hon□ble II Addl. Civil Judge, (Senior Division) at Vijayawada
E.P. 143/2019 OS 873/2016

Between:
N.Chandra Sekhara Subrahmanyam
... DHR
and
1. Ponnuru Mallikarjuna Rao (Died)
2. Ponnuru Venkata Sunitha
3. Ponnuru Sudeepthi
4. Ponnuru Jayadeep being minor rep by Mother i.e. 2nd JDR ... ... JDRs

పై నెంబరులో డిహెచ్‌ఆర్‌కు జెడిఆర్‌లు నుండి రావలసిన డిక్రీ బాకీ క్రింద జెడిఆర్ తాలూకు యిస్థిహరు దాఖల దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టువారి ఎదుట ది. 22-8-2024న ఉదయం 10-30 గం.లకు సాయంత్రం 5-00 గం.ల మధ్య వేలం జరుపబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు
Immovable Property i.e. Vacant land of an extent of 124-55 Sq. yards situated in R.S./ No. 93/1B, near Subba Raju Nagar, Ayodhya Nagar, Vijayawada wikth in the limits of Vijayawada SRO being bounded by :
East : 20 Feet wide Road, 19 Ft.
South : Property of Kollabattula Savitri .... 59 Ft.
West : Property of Majji Lakshmi Narayana . ... 19 Ft.
North : Property of Koduru Bijili ... 59 Ft.
(By order of the court)
వేలం తేది : 22-8-2024
Further Hearing : 29-8-2024
Property of Market Value : 11,87,500/-
Property of Ameen Value : 20,00,000/-
U.R.P. Srinivas, Advocate,
F1, Ankur Complex,
Beside CVR High school,
Governorpet, Vijayawada-2.
Contact : 99480 84906

మహారాజశ్రీ గౌరవ నందిగామ
అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు లో
I.A.No.197/2023 in O. S. No. 67/2022

Between:
గర్మిడి సత్యవతి, W/o. కొండలరావు
...పిటీషనర్/వాది
మరియు
బవిరిశెట్టి.వెంకటరావమ్మ మరియు 2 ఇతరులు
...ప్రతివాదులు/రెస్పాండెంట్స్
To,
1.బవిరిశెట్టి వెంకటరావమ్మ,
W/o.(లేటు) వెంకట గురునాధం (R1/D1)
2.బి.పద్మ ప్రియాంక,
D/o(లేటు) గురునాధం (R2/D2)
3.బి.పూజిత పద్మిని,
D/o(లేటు) గురునాధం (R3/D3)
All are R/o వెంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా, నందిగామ తాలూకా, మండలం.

పై నంబరు దావాలో I.A.No.197/2023 రు (Attachment before judgment of Schedule Property) పిటిషన్ వేసినారు. ఆ పిటీషన్ నందు రెస్పాండెటంట్స్ అయిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకోవడం లేదు. కావున కోర్టు వారు ఉత్తర్వులతో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయట మైనది. పిటీషన్/దావా వాయిదా ది. 22-08-2024 మీరు స్వయంగా కానీ మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు నందు ఉదయం గం. 10.30.ని.లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడును.

పిటీషన్ షెడ్యూలు:
ఐటమ్ నెం.1: నందిగామ పట్టణ తాలుకా ఆర్.యస్. నెం. 676-6లో 151.783 square yards డోర్ నెం. 23-38 రు నందు 2 అంతస్తుల ఆర్.సి.సి. డాబా ఇల్లు.
ఐటమ్ నెం.2 : నందిగామ పట్టణ తాలుకా ఆర్.ఎస్. నెం. 676-6లో 61.08 square yards లోని ఖాళీ నివేశన స్థలం.
//కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా తేదీ :22-08-2024.
ఇట్లు
ఈ.రంగారావు,
ఎ.విజయ భాస్కర్,
న్యాయవాదులు నందిగామ
సెల్. 9154224223.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు రెండవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వారి కోర్టు::విజయవాడ
ఓ.ఎస్.నెం.1510/2021

బిట్వీన్:
చెరుకూరి శ్రీనివాస నాగ స్వరూప్ ...వాది
మరియు
బాదం రాధాకృష్ణ ...ప్రతివాది
ప్రతివాది: బాదం రాధాకృష్ణ, తండ్రి (లేటు) బి.ఎస్.ఆర్.ఆంజనేయులు, హిందువు, వయస్సు: 37సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం.9-62-20, ఇస్లాంపేట, విజయవాడ అర్బన్, విజయవాడ, కృష్ణజిల్లా, ఆంధ్రప్రదేశ్-520001.

పై నెంబర్ దావా గ్రంథంలో శ్రీ కోర్టు ద్వారా ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికీ అవి తీసుకొకన కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్సిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది.23-08-2024వ తేదీన ఉదయం గం.10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షము తీర్మానము చేయబడును.
విజయవాడ,
ది.06-08-2024
ఆకుల మధుబాబు,బి.ఏ.,యల్.యల్.బి.,
అడ్వకేట్,
షాపు నెం.ఎఫ్.ఎఫ్.9,
శ్రీకృష్ణదేవరాయ మునిసిపల్ కాంప్లెక్స్,
రెహమాన్‌వీధి, అరండల్ పేట,
విజయవాడ-520002, సెల్:92464 58583

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు రెండవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వారి కోర్టు::విజయవాడ
ఐ.ఏ.నెం.339/2021 ఇన్ ఓ.ఎస్.నెం.1510/2021

బిట్వీన్:
చెరుకూరి శ్రీనివాస నాగ స్వరూప్ ...పిటీషనర్/వాది
మరియు
బాదం రాధాకృష్ణ ...రెస్పాండెంట్/ప్రతివాది
రెస్పాండెంట్/ప్రతివాది: బాదం రాధాకృష్ణ, తండ్రి (లేటు) బి.ఎస్.ఆర్.ఆంజనేయులు, హిందువు, వయస్సు: 37సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం.9-62-20, ఇస్లాంపేట, విజయవాడ అర్బన్, విజయవాడ, కృష్ణజిల్లా, ఆంధ్రప్రదేశ్-520001.

పై నెంబర్ దావా గ్రంథంలో శ్రీ కోర్టు ద్వారా ప్రతివాదికి సమన్లు పంపించినప్పటికీ అవి తీసుకొకన కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్సిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది.23-08-2024వ తేదీన ఉదయం గం.10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షము తీర్మానము చేయబడును.
విజయవాడ,
ది.06-08-2024
ఆకుల మధుబాబు,బి.ఏ.,యల్.యల్.బి.,
అడ్వకేట్,
షాపు నెం.ఎఫ్.ఎఫ్.9,
శ్రీకృష్ణదేవరాయ మునిసిపల్ కాంప్లెక్స్,
రెహమాన్‌వీధి, అరండల్ పేట,
విజయవాడ-520002, సెల్:92464 58583

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 61/2024

బిట్వీన్ :
దూడల ఆయుష్‌వర్ధన్ & మరియొకరు
..... వాదులు
మరియు
బొమ్మవరపు నాగరాజు & మరియొకరు
.....ప్రతివాదులు
టు, 2వ ప్రతివాది :
బొమ్మవరపు శైలజ, తండ్రి : జానకిరామయ్య, డోర్ నెం. 30/573-1, ముస్తాఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 04-09-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించ బడును అని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 04-09-2024
మచిలీపట్నం
ది.05-08-2024
పేర్ని సురేష్‌బాబు
వాదులు తరపున న్యాయవాది
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 90/2024 ఇన్ ఓ.యస్. నెం. 61/2024

బిట్వీన్ :
దూడల ఆయుష్‌వర్ధన్ & మరియొకరు
..... పిటీషనర్స్ / ప్లెయింటిఫ్స్
మరియు
బొమ్మవరపు నాగరాజు & మరియొకరు
..... రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్
టు, 2వ రెస్పాండెంట్ / డిఫెండెంట్
బొమ్మవరపు శైలజ, తండ్రి : జానకిరామయ్య, డోర్ నెం. 30/573-1, ముస్తాఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో 2వ రెస్పాండెంట్ / డిఫెండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం ది. 04-09-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షముగా తదుపరి గ్రంథములు జరిపించబడును అని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 04-09-2024
మచిలీపట్నం
ది.05-08-2024
పేర్ని సురేష్‌బాబు
వాదులు తరపున న్యాయవాది
మచిలీపట్నం.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT NANDIGAMA
M.V.O.P.No.1/2023

BETWEEN:
Nakkala Dyva Jyothi and others.
□□Petitioners.
And
Rajulapati Manikonda and others.
□.Respondents.
TO,
R4)
G. Siva Kumar S/o Govindan, Hindu, age 55 years, owner of the Lorry KA 01 AG 6749, Door No.77/1 28, United Bldg, JC Road, Bangalore District, Bangalore city, Karnataka State, Cell . 9566692444.

Please take notice that the above named petitioners got filed the above M.V.O.P., for compensation against you and others and the same stands posted to 30.08.2024 for your appearance. There fore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-KONKIMALL KRISHNA RAO
ADVOCATE- JAGGAIAHPET
9848274420.

గుడివాడ లయన్స్ క్లబ్‌కు 11 అవార్డులు

ప్రజాశక్తి-గుడివాడ: ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2023-24 సం॥లలో ఉత్తమ సేవలు అందించిన గుడివాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విస్సంశెట్టి కృష్ణకిషోర్‌కు, సెక్రటరీ ఉప్పలపాటి సతీష్, ట్రెజరర్ గుడివాడ వేణుగోపాలస్వామి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ యలవర్తి వెంకటకృష్ణారావులకు ప్రథమ బహుమతులు రావడం అభినందనీయమని లయన్స్ సభ్యులు నిమ్మగడ్డ శివశంకర్, నవత పి.సతీష్, టి.తిరుపతిరెడ్డి, పి.సుబ్రహ్మణ్యం(చంటి)లు అన్నారు. మంగళవారం స్థానిక జగన్నాథపురంలోని త్రివేణి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం విజయవాడలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహదేవ్ కన్వెన్షన్‌లో లయన్స్‌క్లబ్ జె.యన్ శంకరగుప్త, పియంజె, ప్రస్తుత గవర్నరు గద్దే శేషగిరిరావు చేతుల మీదుగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమమైన సేవలకు 11వ అవార్డులు రావడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా పేదలకు ఉచిత భోజనం అందించడం, కంటి ఆపరేషన్లు, పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సేవలకు ప్రథమ అవార్డులు రావడం గొప్ప విషయమన్నారు. ప్రత్యేకంగా గుడివాడ లయన్స్‌క్లబ్‌లో సభ్యుల సహకరంతో ఈ ఏడాది గుడివాడకు ఇన్ని బహుమతులు రావడం గుడివాడకే గర్వకారణమన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల బదిలీ చెల్లదు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండల విద్యాశాఖలో ఒప్పంద ఉద్యోగులుగా గౌరవ వేతనంపై విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సుదూర ప్రాంతానికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలను కొట్టివేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చింది. ఎం.ఈ.ఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న బండ్లమూడి ఆంజనేయ ప్రసాద్, సిఆర్‌ఎంటిగా పనిచేస్తున్న కాండ్రు మోహనరావు గత సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి ఓటు వేయమని ప్రచారం చేశారని, మరొక సిఆర్‌ఎంటి సంకాబత్తుల వెంకట్ మానసిక వికలాంగులకు సేవ చేసే స్వచ్ఛంద సంస్థను నడుపుచున్నారని తమకు ఫిర్యాదులు అందాయని, సదరు ఆరోపణలపై విచారణ అనంతరం చర్యలు తీసుకున్నామని తెలుపుతూ వారిని మచిలీపట్నం, కోడూరు మండలాలకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సవాలు చేస్తూ ఆ ముగ్గురు ఒప్పంద ఉద్యోగులు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవని, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేవని పేర్కొంటూ ఆ ఉత్తర్వులను ప్రక్కన పెట్టాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల ప్రకారం ఆయా ఒప్పంద ఉద్యోగులు గన్నవరం మండల విద్యాశాఖ పరిధిలోనే తమ విధులను నిర్వర్తించనున్నారు.

బుద్ధప్రసాద్‌ను కలిసిన తహాశీల్దార్

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ తహసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.మురళీధర్ మంగళవారం సాయంత్రం ఆమనగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ ఆయనను అభినందించి చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వ పథకాలు అభివృద్ధి అమలు జరిగే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్‌రామ్, డిప్యూటీ తాసిల్దార్ మండలి కేశవి పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువులే వాడాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల

జీవ శిలీంద్ర ఎరువులను ఎక్కువగా వాడాలని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని హైదరాబాద్ ఉద్యానవన శాఖ అధికారి బొల్లి వేణుబాబు అన్నారు. మంగళవారం మండలంలోని మేడూరు కృష్ణాపురంలో ఉద్యానవన పంటలను పరిశీలించారు. రైతులకు అవగాహన కల్పించారు. జామ, నిమ్మ, చెరకు, పసుపు, కంద లాంటి పంటలు రైతులు ఎక్కువగా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, మంటాడ రాఘవులు, కృష్ణారావు, వెంకట్రావు పాల్గొన్నారు.

త్వరలో ఎన్‌టిఆర్ వైద్య సేవ : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఎన్టీఆర్ వైద్య సేవ కింద బీమా పద్ధతిలో 25 లక్షల వరకు వైద్యం అందించే పాలసీ త్వరలో ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.మచిలీపట్నం లోని స్థానిక పోతేపల్లి జ్యువెలరీ పార్కులో బిగ్ టీవీ, మానవత స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును మంత్రి ప్రారంభించారు.వైద్య సేవలు పొందిన రోగులకు మంత్రి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా బిగ్ టీవీ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపులు అభినందనీయమని, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించుటకు మరిన్ని మీడియా సంస్థలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు అధ్యక్షత వహించగా మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీరామ్, బిగ్ టీవీ ప్రతినిధి శివ, పార్లమెంటు మాజీ సభ్యులు కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల గ్రామంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ కళాశాలను పరిశీలిస్తూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరైన ఈ పాలిటెక్నిక్ కళాశాలను అప్పట్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భవనాలకు మరమ్మత్తులు చేయించాల్సి ఉందని సిబ్బంది తెలిపారు. ప్రహరీ గోడ నిర్మించాలని కోరగా రూ.11 లక్షలతో ప్రహరీ నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లలో ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ కళాశాల భవనాల పరిస్థితి ఏమాత్రం బాగోకపోయినా కనీసం గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు కూడా చేయలేదన్నారు. ఈ కళాశాల గురించి నిర్లక్ష్యం చేసిన గత పాలకులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిశీలిస్తే పరిస్థితి బాధాకరంగా ఉందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఈ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాలు నిర్మిస్తామని, సిబ్బందిని నియమిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. అదే విధంగా ఘంటసాల మండలంలో రూ.మూడు కోట్లతో రహదారులు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజవర్గంలో అన్ని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ఉప సర్పంచ్ అయినంపూడి భాను, ప్రిన్సిపాల్ సత్య ప్రియ లలిత, అధ్యాపకులు లహరి, పద్మావతి, పీఆర్ ఏఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్‌కు నిధులివ్వండి

రైల్వే మంత్రిని కోరిన ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే ప్రాజెక్ట్‌ల నిమిత్తం నిధులు సమాకూర్చాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి కోరారు. ముఖ్యంగా మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం ఆవశ్యకతను మంత్రికి ఎంపీ వివరించినట్లు ఎంపి కార్యాలయం తెలిపింది. మంగళవారం ఢిల్లీలో మచిలీపట్నం పరిధిలోని పలు రైల్వే అభివృద్ధి పనులపై రైల్వే మంత్రితో ఎంపీ బాలశౌరి చర్చించారన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలు అంశాలను ఆయన ప్రస్తావించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రతిపాదించిన మచిలీపట్నం-నర్సాపురం రైల్వే లైను మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారన్నారు.ఈ రైల్వే లైన్ ని చిలకలపూడి, పల్లెపాలెం, బంటుమిల్లి, మాట్లాం మీదుగా ఏర్పాటు చేయాలని ఎంపీ కోరగా దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మచిలీపట్నం రేపల్లె రైల్వే లైను ఎంతో అవసరం అని మచిలీపట్నం -రేపల్లె లైను ఎప్పటినుంచో డిమాండ్ ఉందని, ఈ లైను ఏర్పాటు చేస్తే దివిసీమ ప్రజల చిరికాల కోరిక తీరుతుందని ఎంపీ బాలశౌరి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి తెలిపారన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న రైల్వే లైను ప్రకారం మచిలీపట్నం నుంచి వయా గుడివాడ, విజయవాడ, తెనాలి చేరుకోవాలంటే సుమారు 145 కి.మీ ప్రయాణించాలన్నారు. అదే మచిలీపట్నం రేపల్లె రైల్వే లైను ఏర్పాటు చేస్తే కేవలం 45 కి.మీ. దూరంలో తెనాలి చేరుకుని అక్కడి నుంచి చెన్నై, తిరుపతి, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సులువుగా ఉంటుందని ఎంపీ తెలిపారు. సుమారు 100 కి.మీ. దూరం తగ్గటంతోపాటు విజయవాడ జంక్షన్ మీద ట్రాఫిక్ భారం పడకుండా ఉంటుందన్నారు. దీంతోపాటు గత ఏడాది సెప్టెంబర్లో నిలిపివేసిన మచిలీపట్నం నంచి ధర్మవరం వయా తిరుపతికి రైలు పునరుద్ధరించాలని కోరారన్నారు. ఈ రైలును ఏర్పాటు చేస్తే మచిలీపట్నం ప్రాంత భక్తులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవాలనుకునే కోరిక తీరుతుందన్నారు. గుడివాడ ప్రాంతంలోని వడ్లమన్నాడు గ్రామం, మచిలీపట్నంలో చిలకపూడి వద్ద రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే మంత్రిని ఎంపి బాలశౌరి కోరారు.

బడ్డీకొట్లో మృతదేహం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం నగర పరిధిలోని పదో డివిజన్లో తాళం వేసిన బడ్డీ కొట్లో మృతదేహం కలకలం సృంచింది. గత నాలుగు రోజుల నుంచి దుర్వాసన రావడంతో స్థానికుల ఫిర్యాదతో మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్ సిబ్బంది సహాయంతో మంగళవారం బడ్డీనీ అధికారులు తెరిచారు. మృతిచెందిన వ్యక్తి బలరామునిపేటకు చెందిన బత్తిన శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిలకలపూడి పోలీసులు తెలిపారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-మొవ్వ: కూచిపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరుగురు గంజాయి సేవిస్తున్న యువకులను అరెస్ట్ చేసి పోలీసులు వారి వద్ద నుండి 1.7 కిలోల గంజాయి, పది మద్యం సీసాలు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. కూచిపూడి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... వేములమడ గ్రామానికి చెందిన మురారి పవన్ కుమార్, కాసాని జ్ఞానసాయి, మొవ్వ గ్రామానికి చెందిన పొలన రాహుల్, ఘంటసాల మండలం కొడాలి గ్రామానికి చెందిన గుమ్మడి ఆనంద్ బసవేశ్వర్, మోటుపల్లి సునీల్, గుడివాడకు చెందిన గూడవర్తి కిరణ్ కూచిపూడి-మొవ్వ వెళ్లే మార్గంలో గంజాయి సేవిస్తున్నారు. గంజాయిని సీలేరులోని ఒక వ్యక్తి వద్ద నుండి తీసుకువచ్చినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించడంతో అవనిగడ్డ సబ్ జైల్‌కు తరలించారు.

గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐగా ప్రసాదరావు

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం స్థానిక డియస్‌పి కార్యాలయంలో ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం గుడివాడ డియస్‌పి శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వేబ్రిడ్జికి విద్యుత్ సర్వీసు తొలగింపు

ప్రజాశక్తి-ఉయ్యూరు: గండిగుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వేబ్రిడ్జికి విద్యుత్ కనెక్షన్ సీఆర్డీఏ కమిషనర్ ఆదేశాలతో ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు పట్టణ అధికారులు తొలగించారు. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి పక్కన సర్వీసురోడ్డు, కాటూరు రోడ్డును ఆనుకుని అండర్పాస్ సమీపాన సర్వేనంబరు 180/5లో నూకల నాగసుధీర్ కుమార్ నిరిస్తున్న వేబ్రిడ్జికి జూన్ 17న విద్యుత్ అధికారులు సర్వీసు ఇచ్చారు. ఏవిధమైన అనుమతులు లేని చోట వేబ్రిడ్జికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడాన్ని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్షణరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వేబ్రిడ్జికి అనుమతి లేనందున విద్యుత్ సర్వీసు తొలగించాలని సీఆర్డీఏ కమిషనర్ విద్యుత్ శాఖ ఏఈ, ఏడీఈ, డీఈలకు ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ: కష్టించి వ్యవసాయ పనులు చేసే రైతుల పట్ల నేటి చిన్నారులకు గౌరవం పెంపొందించేలా శ్రీ సాయి షైనింగ్ స్టార్ పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ లింగమనేని స్రవంతి అన్నారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని శ్రీ సాయి షైనింగ్ స్టార్ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయ పనులపై అవగాహన కల్పించేందుకు దొండపాడురోడ్డులోని వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని స్వయంగా నాట్లు వేసి రైతుల వద్ద నుండి పలు వ్యవసాయ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లింగమనేని జగదీష్ పాల్గొన్నారు.

పొలంబడిని సద్వినియోగం చేసుకోండి : ఏడిఎ

ప్రజాశక్తి-గుడివాడ: మేలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులను పొందేలా రైతుల కోసం పొలంబడి కార్యక్రమాన్ని గుడివాడ డివిజన్‌లో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయశాఖ ఏడిఎ రమాదేవి అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రమాదేవి విలేకర్లుతో మాట్లాడుతూ అధిక దిగుబడులు పొందేందుకు నందివాడ, పెదపారుపూడి మండలాలలో 14 వారాల పాటు రైతులకు, నిపుణులతో శిక్షణా తరగతులు కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ రైతులకు సర్టిఫికెట్లను కూడా అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ మంగళవారం కుటుంబసభ్యులతో కలిసి విచ్చేశారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఓ కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి ఆలయ కార్య నిర్వాహనా ధికారి కె.ఎస్.రామారావు, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు లింగం రమ, సిబ్బందితో కలిసి కొండ కింద జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించి, పనుల స్టేటస్ అడిగి తెలుసుకున్నారు. యాత్రికుల సౌకర్యార్థం పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా సూచించారు. ప్రతిరోజూ యాత్రికులకు ప్రసాద పంపిణీ జరుగు విధానాన్ని పర్యవేక్షించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒతో పాటు ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ, ఎఇఇలు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు, ఆసుపత్రి కమిటీ చైర్ పర్సన్ గద్దల భారతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. అన్ని గ్రామాల్లో వైరల్ జ్వరాలు ప్రబలకుండా ఎఎన్ఎంలు, ఆశాలు తగు జాగ్రత్తలు తీసుకుని సకాలంలో రోగులకు మందులు ఇవ్వాలని సూచించారు. జ్వరంతో ఉన్న ప్రతి ఒక్కరికి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె.పూజిత, సీనియర్ అకౌంటెంట్ కృష్ణ ప్రసాద్, దీవె. నమ్మ, చందా రాణి, సిబ్బంది పాల్గొన్నారు

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - తిరువూరు : కేరళ వయనాడ్ విపత్తు బాధితుల సహాయనిధికి సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణ రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. ప్రజల నుండి మొత్తం రూ.21,860 రూపాయలు సేకరించినట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరకి నాగేంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వీ.భద్రం, పంతంగి శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వర రావు, ఎ.రవి, ఎస్.కె. జానిమియా, పి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమితి సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి ఉమాదేవి, డిఆర్‌డిఎ పిడిఎల్ డిఎం నాబార్డ్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమాదేవి మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రజలు, ఖాతాదారులతో స్నేహభావంగా మెలుగుతూ ప్రభుత్వం ప్రజలకు అంద చేస్తున్న పథకాలకు సంబంధించిన లోన్లు అర్హులైన వారికి అందజేయాలని తెలిపారు. ప్రజల నుండి డిపాజిట్లు సేకరణ, రైతులకు సీజన్లో పంట రుణాలు, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం, ఇతర పథకాలకు సంబంధించిన లోన్లు అర్హులైన వారికి అందజేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వనాథ్, అధికారుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - నందిగామ : యుటిఎఫ్ రాష్ట్ర సంఘం, ఎన్టీఆర్ జిల్లా శాఖ పిలుపుమేరకు సోమవారం నందిగామ, చందర్లపాడు, వీరుపాడు, కంచికచర్ల మండల యుటిఎఫ్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, నందిగామ, చందర్లపాడు, మండలం ప్రధాన కార్యదర్శిలు, అధ్యక్షులు ఎంవిఎన్ఎస్ బెనర్జీ, చిన్నం నరసింహారావు, గంగరాజు, నాగులమీర, రామారావు, వెంకట రమణ, శ్రీ నివాస్‌రావు, ఎల్లమందయ్య, జక్కనాచారి మహేశ్వర వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వాలంటీర్లకు న్యాయం చేయాలని సిఎంకు లేఖలు

ప్రజాశక్తి - నందిగామ : వాలంటీర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయి పడ్డ రెండు నెలల గౌరవ వేతనాన్ని మంజూరు చేయించాలని, రాజీనామా చేసిన వాలంటీర్లను బలవంతపు రాజీనామాలుగా గుర్తించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు, ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ లంక గోవిందరాజులు కోరారు. వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ నందిగామలో వాలంటీర్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి లెటర్స్ రాసి పోస్టు ద్వారా పంపించారు. అనంతరం నందిగామ తహశీల్దారు సురేష్ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు రూ.10వేలు జీతం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే ఎంప్లాయిమెంట్ చేయాలని, వారి జీతాన్ని తక్షణమే ఇప్పించాలని కోరారు. వాలంటీర్లు విధుల్లోకి హాజరు కావాల్సిందిగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మన్నె హనుమంతురావు, సిపిఐ నియోజక వర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, వాలంటీర్లు సరోజని, యామిని, రమణ, దుర్గా ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వాలంటీర్లు

రోడ్డు ప్రమాదంలో ఫార్మా కంపెనీ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - నందిగామ : 65వ నెంబర్ జాతీయ రహదారిపై చందాపురం బైపాస్ ఫ్లైవర్ బ్రిడ్జ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు శ్రీనివాస ఫార్మా ప్రైవేటు కంపెనీ సీనియర్ సేల్స్ హెడ్ కరటూరి సింహ శైలేంద్ర (56) దుర్మరణం చెందారు. శైలేంద్రకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శైలేంద్ర సోమవారం ఉదయం కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామం నుండి కంపెనీ పని నిమిత్తం హైదరాబాద్‌కు కారులో విజయవాడ వైపు నుండి వెళ్తుండగా నందిగామ వద్దకు రాగానే చందాపురం బైపాస్ ఫ్లైవర్ ఎక్కుతుండగా అతి వేగం వల్ల కరెంట్ పోల్ ఢీకొట్టడంతో కారు అడ్డంగా తిరిగి బోల్తా కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న శైలేంద్ర తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారు డ్రైవర్ మన్నే ఆనంద్ గాయపడటంతో నందిగామ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శైలేంద్ర మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శైలేంద్ర మతి

విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. కంపెనీ ఉద్యోగులు శైలేంద్ర మృతదేహాన్ని సందర్శించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ బంధువు. సోమవారం మధ్యాహ్నం డివి.కృష్ణ నందిగామ చేరుకుని సందర్శించారు. సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయిక్, తదితరులు శైలేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఆడపిల్లలకు రక్షణ కరువు : మహిళా సమాఖ్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో ఆడపిల్ల పుడితే భయపడే పరిస్థితి నెలకొన్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, వావి వరసలు మర్చిపోయి పసి పిల్లలపై అత్యాచారం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మొన్న కనిగిరిలో ఐదు సంవత్సరాలు బాలికపై 14 సంవత్సరాల బాలుడు అత్యాచారం... నిన్న నూజివీడులో తల్లిదండ్రుల దగ్గర నిద్రపోతున్న ఐదు సంవత్సరాల పాపని తీసుకువెళ్లి అత్యాచారం చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. బడి, గుడి ఎక్కడా మహిళలకు భద్రత లేదన్నారు. విజయవాడలోని ఓ కార్పొరేట్ స్కూల్లో ప్రిన్సిపాల్ అక్కడే చదువుతున్న బాలికను లైంగికంగా వేధింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ ముఖ్యం కారణం మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలు అన్నారు. వీటిని నిరోధించడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. నిర్భయ, ఫోక్సో చట్టాలను తీసుకువచ్చినా అవి సక్రమంగా అమలు చేసే పరిస్థి లేదన్నారు. లైంగిక నేరాల నియంత్రణకు నిరంతర పర్యవేక్షించే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దుర్గాంబ కోరారు.

సాయం కోసం...

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్ ఉప్పర వాగులో శీరం కుమార్ అనే వ్యక్తి నివాసం వుంటున్నాడు. ఈ వ్యక్తికి ఉదర భాగంలో కణితి ఏర్పడి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ పరిస్థితిలో అతని తల్లి వెంకటలక్ష్మి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి)ని మంగళవారం కలిసి పరిస్థితిని వివరించింది. కుమారుడికి వైద్య సహాయం అందించాలని కార్పొరేటర్‌ను కోరింది. దీనిపై స్పందించిన కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు కణితితో బాధపడుతున్న బాధితుడు శీరం కుమార్ పరిస్థితిని మంగళవారం స్వయంగా చూశారు. పరిస్థితిని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకువెళ్ళి ఆపరేషన్ చేయించేలా, ఆర్థిక సహాయం అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

శీరం కుమార్, తల్లితో మాట్లాడుతున్న కార్పొరేటర్

ఇబ్రహీంపట్నం సిఐగా చంద్రశేఖర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం సీఐగా చంద్రశేఖర్‌ను నియమిస్తూ విజయవాడ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజయవాడ పోలీసు కమిషనరేట్‌లో పని చేస్తున్నారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం సిఐగా పనిచేస్తున్న ముత్యాల సత్యనారాయణ శనివారం బదిలీ అయ్యారు. గవర్నర్ పేట సిఐగా నియమిస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వన్‌టౌన్ సిఐగా గురు ప్రకాశ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ)గా జి.గురుప్రకాశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు వన్‌టౌన్ సిఐగా వచ్చిన శేఖర్ రెడ్డి అతి కొద్దికాలం మాత్రమే పనిచేసి. ఇక్కడి నుండి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేసిన గురు ప్రకాశ్ మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐగా బాధ్యతలు చేపట్టారు.

ఇన్వెర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం అల్లూరు గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలకు ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ అమరనేని ఇన్వెర్టర్, బ్యాటరీని బహూకరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు చాలా అవసరమని అటువంటి వాటిలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ చిరుకానుక అయినటువంటి ఇన్వర్టర్ ప్రజా శ్రేయస్సు కోసం వాడాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా మనోజ్ అమరనేనికి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సత్యబాబు

పారిశుధ్య కార్మికురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 49వ డివిజన్ మున్సిపల్ శానిటేషన్ వర్కర్ కె.బుజ్జి (48) మంగళవారం ఉదయం వారి నివాసం పీతల కనకయ్య వీధిలో ఉరివేసుకొని మరణించారు. కుటుంబంలో వచ్చిన మనస్పర్ధల వల్ల మనోవేదనతో ఈ చర్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్కిల్–1 అధ్యక్షులు, కార్పొరేటర్ బోయి సత్యబాబు, యూనియన్ కార్యదర్శి వి.సాంబశివరావులు సందర్శించారు. ఆమె మరణం బాధాకరమని సిఐటియు నాయకులు బోయి సత్యబాబు తెలిపారు. విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సిఐటియు నగర కార్యదర్శి ఈ.వి.నారాయణ, కే.నాని, 49వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కష్ణ, కోటయ్య, వి.రాజు తదితరులు నివాళులర్పించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : కాలనుగుణంగా వచ్చే వ్యాధులను నియంత్రణ చేయ డానికి గ్రామంలో తన వంతుగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, ఇందుకు సహకరించాలని తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు, జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్ సర్పంచ్ వి.కృష్ణవేణిని కోరారు. వివిధ అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ఆమెకు అందజేశారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమంగా రవాణా కాకుండా నిరోధించాలన్నారు.ఇసుక రీచ్ లలో గట్టిగా నిఘా ఉంచి ఇసుక అక్రమంగా రవాణా కాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.ఇందులో భాగంగా గుర్తించిన 26 ప్రదేశాల్లో సీసీటీవీ లను అమర్చేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి అందజేయాలన్నారు. మద్దూరులో సీజ్ చేసిన 1500 టన్నుల ఇసుక బయటకు తరలిపోకుండా ఎస్ ఈ బి అధికారులు అక్కడ సీసీటీవీలను అమర్చి అందుకు సంబంధించిన బిల్లును చెల్లింపు కోసం అందజేయాలన్నారు.అనుమతి లభించిన 8 ఇసుక రీచులలో రానున్న వర్షాకాలంలో చేతులతో (మాన్యువల్‌గా) ఇసుక తీసుకోవడానికి గానీ లేదా కన్వేయర్ బెల్ట్ ద్వారా టిప్పర్లోకి లోడింగ్ చేయడానికి క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. కొత్తగా గుర్తించిన 5 రీచ్ లలో 14 లక్షల టన్నుల వరకు ఇసుక ఉండే అవకాశం ఉందని, అక్కడ సెమీ మెకనైజ్డ్ (కొంతవరకు యంత్రాలతో) ఇసుక తవ్వడానికి గనులు, జలవనరులు, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ఇబి, భూగర్భజల శాఖల అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకొని పూర్తి సిఫారసులతో వచ్చే సమావేశానికి నివేదిక తీసుకుని రావాలన్నారు.ఈనెల 9వ తేదీన మరల సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఆ తేదీన కోరిన నివేదికలు పూర్తిస్థాయిలో అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి కొండారెడ్డి, ఎస్ఈబి సూపరింటెండెంట్లు జి.గంగాధర్‌రావు, పాండురంగారావు, ఇన్స్పెక్టర్లు వెంకటలక్ష్మి, శివరామరాజు, హేమ సుస్మిత పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పటిష్టంగా అమలు

కృష్ణాజిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాను కొన్నిచోట్ల పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా భుజించానని అంతా బాగుందన్నారు.ఎక్కడైనా నిజంగా భోజనం సరిగా లేకపోతే, సరిగా వండకపోతే నిబంధనల ప్రకారం త్రిసభ్య విద్యా కమిటీ విచారణ జరిపి వంట ఏజెన్సీని మార్చడం జరుగుతుందన్నారు.అయితే పెడన పెనమలూరు ప్రాంతాల్లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం సరిగా తీసుకోవడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమే తాను పెడనలో పాఠశాలను తనిఖీ చేసి విచారించానని అది వాస్తవం అని గుర్తించి వంట ఏజెన్సీలకు నోటీసులు జారీ చేశామని డిఈఓ తహెరా సుల్తానా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం లావుగా ఉండడంతో విద్యార్థులు ఇష్టపడటం లేదని, సరిగా తినడం లేదని చెప్పారు. బిపిటి వంటి సన్న బియ్యం పై వారు ఆసక్తి చూపుతున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం ఫోర్టిఫైడ్ కెర్నెల్ కలిగిన పౌష్టికాహార బియ్యమని, ఆ బియ్యంలో సూక్ష్మ పోషకాహాలు, విటమిన్ బి 12 ఉన్నాయని, ఆ బియ్యం తినటం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. బాలికల్లో రక్తహీనత శాతం కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో డిఈఓ తహెరా సుల్తానా, జడ్పీసీఈఓ ఆనంద్ కుమార్, డీఎస్ఓ పార్వతి, పౌరసరఫరాల సంస్థ డిఎం సతీష్, సర్వ శిక్ష ఏపీసి శ్రీరాములు నాయక్, బీసీ సంక్షేమ అధికారి రమేష్ పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో ఎంఎల్‌సి త్రిమూర్తులు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ

ప్రజాశక్తి-పెడన: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని పెడన మండలం నందిగామలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ ఆరోగ్య కార్యదర్శి దివ్య మాట్లాడుతూ ప్రసవం అనంతరం తల్లులు చిన్నారులకు ముర్రిపాలు అందించాలన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్య భద్రతకు తల్లిపాలు దోహదపడతాయన్నారు. అంతే కాకుండా ముర్రిపాలు తాగించడం ద్వారా శిశువులు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ సంరక్షకురాలు శ్రీలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు బి కోటేశ్వరమ్మ, వెంకట్రావమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండలంలోని నాగాపురం, ఎలమర్రు, గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సాలు కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎం.శివ నాగమణి, అరుణకుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగపురం సర్పంచ్ సుబ్రమణ్యం, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెడనలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గుడివాడ రూరల్: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లులు తల్లిపాలనే ఇవ్వాలని సీడీపీవో విజయ ఫ్లోరెన్స్ పేర్కొన్నారు. శ్రీదేవినగర్, శ్రీకాశహస్తీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముర్రుపాలలో వ్యాధినిరోధక శక్తి పెంచే గుణాలు అధికంగా ఉంటాయని తల్లిపాల ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నజీరున్నీసా, అంగన్‌వాడీ వర్కర్స్ జయప్రద, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల

అధ్యాపకులు 15 మందికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకులు రాష్ట్ర, రాష్ట్రేతర విశ్వవిద్యాలయాల నుండి వివిధ సామాజిక స్పృహ కలిగిన అంశాలపై పరిశోధనలు చేసి సత్ఫలితాలు పొందినందుకు పిహెచ్‌డి పట్టాలను 15 మంది అధ్యాపకులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ మంగళవారం తెలిపారు. డాక్టర్ గరిమెళ్ల భారతి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం) కాకినాడ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుండి, గుండిగ రాజా కుమార్ (ఆంగ్ల విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి, వి.ఫణి కుమార్ (సివిల్ విభాగం) శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటి, తిరుపతి నుండి షేక్ అబ్దుల్ మతిన్ (రసాయన శాస్త్రం) కృష్ణా విశ్వవిద్యాలయం నుండి, బి.శ్రీనువాసుకుమార్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం) అన్నామలై విశ్వవిద్యాలయం నుండి, పి.అశోక్ రెడ్డి (ఎఐ, డిఎస్ విభాగం) అన్నామలై యూనివర్సిటీ నుండి, తెనాలి నాగమణి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, పి.తేజోమూర్తి (మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం) జవహర్ లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి, ఎస్.భవాని (ఈసిఈ విభాగం) పాండిచ్చేరి కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి, కె.పృధ్వీరాజ్ (ఎంబిఎ విభాగం) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి, టి.హేమంత్‌కుమార్ (ఎంబిఎ విభాగం) ఆంధ్ర విశ్వవిద్యాలయం, బి.నాగశిరీష (ఈసీఈ విభాగం) జెఎన్‌టియుకె నుండి, ఆంజనేయబాబు (సివిల్ ఇంజనీరింగ్ విభాగం) గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం నుండి, బి.వంశీకృష్ణ (ఈసిఈ విభాగం) కెఎల్ యూనివర్సిటి నుండి, ఎ.అపర్ణ (సిఎస్ఈ విభాగం) అన్నామలై యూనివర్సిటీ నుండి పరిశోధనలు చేసి పిహెచ్‌డి పట్టాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ తెలిపారు. గత ఆరు నెలల వ్యవధిలో కళాశాల అధ్యాపకులు పదిహేను మంది వివిధ విభాగాల్లో పి.హెచ్.డి.పట్టాలు పొందటం గమనార్హం. వీరు తమ పరిశోధనా కాలంలో వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించి ప్రచురణ గావించారు. ఉద్యోగంలో తమ విధులు నిర్వహిస్తూనే, శ్రమించి పట్టుదలతో డాక్టరేట్ డిగ్రీలు పొందిన అధ్యాపకులను కళాశాల యాజమాన్య సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, డైరెక్టర్స్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఎం.కామరాజు, డాక్టర్ పార్థసారథి రామానుజం, బిఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.సురేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఏ.హెచ్.ఎల్.స్వరూప్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.సి.హెచ్. కిషోర్ కుమార్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ బి.రాజ శేఖర్, సి.ఎస్.ఈ విభాగాధిపతి డా.ఎం.బాబురావు, ఐటి విభాగాధిపతి డాక్టర్ ఇందిర, ఎఐ, డిఎస్ విభాగాధిపతి డా.ఎస్.నారాయణ, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ జి.కమల్ తదితరులు అభినందనలు తెలిపారు.

గన్నవరంలో విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: దేశ సమగ్రతను పెంపొందించుట కొరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్వాగతం పలుకుతూ హెచ్‌సియల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులతో ఐక్యత కోసం పరుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల

ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు మోహిని కృష్ణకుమారి పరుగుల జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు అందరూ జాతీయ జెండాలను చేత బూని భారత మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. స్పోర్ట్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బొమ్మిశెట్టి సత్యనారాయణరావు మాట్లాడుతూ 'క్రీడల కొరకు మార్పు' అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలు మాలతి,వ్యాయామ ఉపాధ్యాయులు మీరా సాహెబ్, జనంజన రాజు, గోపి తదితరులు హాజరైనారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం క్లస్టర్‌లోని పాడి రైతులకు 2024-25వ సంవత్సరానికి కోటి రూపాయలు బోనస్ పంపిణీ చేస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ గన్నవరం క్లస్టర్ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం గన్నవరం ఫీల్డ్ మిక్చర్ ప్లాంట్‌లో గన్నవరం క్లస్టర్‌లోని పాలకేంద్రం అధ్యక్షులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తుందని చెప్పారు. కష్ణ మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు సారధ్యంలో పాడి రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 13 కోట్ల రూపాయలు బోనస్గా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులకు మంచి ఫీడ్ అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంపుదలకు చేయూత అందిస్తున్నామన్నారు. గన్నవరం క్లస్టర్ పరిధిలోని 120 గ్రామాల్లోని పాల కేంద్రాల్లోని సభ్యులకు కోటి రూపాయల బోనస్ అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, రత్న ప్రసాద్, రూట్ మేనేజర్లు యాసిన్, రాజీవ్, అనిల్ కుమార్, ఆంజనేయులు, సొసైటీల అధ్యక్షులు ప్రసాద్, కోటేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన చల్లపల్లి తహశీల్దార్ వనజాక్షిని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పివి మాధవేంద్రరావు, జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ

సిబ్బంది బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మేలు

ప్రజాశక్తి-గన్నవరం: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మేలు జరుగుతుందని శాస్త్రవేత్త ఎంవి ప్రసాద్ తెలిపారు. బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో మంగళవారం కన్నిగంటి రాజుగోపాల్‌కృష్ణ తోటలో ఉద్యానవన శాఖ, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం, రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయిల్ ఫామ్ జిల్లా అధికారి జ్యోతి చెప్పారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆళ్ల గోపాలకృష్ణ, వీర రాఘవరావు, శ్రీనివాసరావు హాజరయ్యారు.

కోఆపరేటివ్ బ్యాంకు సందర్శన

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు కోఆపరేటివ్ బ్యాంక్ శాఖను కోడూరు మండలం సొసైటీల లీగల్ అడ్వైజర్ రాయపూడి వేణుగోపాలరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పరిధిలో ఉన్న సొసైటీల గురించి పూర్తి సమాచారం సొసైటీల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు శాఖ బ్రాంచ్ మేనేజర్ కొండవీటి సుధీర్, పలువురు సొసైటీల కార్యదర్శులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి పరిశీలన

ప్రజాశక్తి వార్తకు స్పందన

ఆస్పత్రిలో పరిశీలిస్తున్న సురేష్

ప్రజాశక్తి - తిరువూరు : ఇంజక్షన్ వికటించి ఐదుగురికి అస్వస్థత శీర్షికన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి స్పందించి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ మంగళవారం తిరువూరు ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 40 మంది జ్వర పీడితులకు రాంటాక్ ఇంజక్షన్ ఇవ్వగా 8 మందికి వికటించిందని, మిగిలిన వారంతా బాగానే ఉన్నారని చెప్పారు. సాధారణ జ్వరం వచ్చి న రోగికి యాంటిబెటిక్ ఇంజక్షన్ ఇచ్చినప్పడు గ్యాస్ సమస్య తలె త్తకుండా ఉండేందుకు రాంటాక్ ఇంజక్షన్ కూడా చేస్తారని, కానీ 32 మందికి ఆ ఇంజక్షన్ ఏవిధమైన సమస్య రాలేదని అన్నారు. 8 మం దికే ఎందుకొచ్చిందో అర్థం కావటంలేదని చెప్పారు. అందుకే రాంటాక్ ఇంజక్షన్‌ను ల్యాబ్‌కు తీసుకెళ్లి పరిశీలించనున్నట్లు అయన చెప్పారు.

ఎంఎల్‌ఎను కలిసిన తహశీల్దార్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నూతన తహశీల్దారుగా వై.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆయన సోమవారం ఇబ్రహీంపట్నంలోని తహశీల్దార్ వారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కృష్ణప్రసాదు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఆయనకు సూచించారు.

ఇబ్రహీంపట్నం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వై.వెంకటేశ్వర్లును జూపూడి సర్పంచ్ కాకి దేవమాత మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణల వల్లే మురుగునీటి సమస్య

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామంలో పలుచోట్ల గృహ యజమానులు డ్రైనేజీ ప్రాంతాన్ని ఆక్రమించడంతో సమస్యలు ఎదురైనట్లు ఇఒ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై స్థానిక కాపుల బజార్లో పడుతున్న వర్షాలకు మురుగునీరు బయటకు రోడ్లు పై పెద్ద ఎత్తున నీరు నిలిచింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ సదరు అంశంపై స్పందించారు. ఈవో శ్రీనివాసరెడ్డితో చర్చించి వెంటనే మురుగు నీటిని బయటకు పంపేందుకు రంగం సిద్ధం చేశారు. స్థానిక నాయకులు కోట వెంకటేశ్వరరావు దగ్గరుండి మూసుకుపోయిన మురుగునీటి కాలువలను పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీనితో ఆ ప్రాంత ప్రజలకు ప్రశాంతత ఏర్పడింది.

కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌గా రమ్య కీర్తన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ నూతన కమిషనర్‌గా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ బి.రమ్య కీర్తన నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ వై.శంకర్ నాయక్ బదిలీ అయ్యారు. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం.హరి నారాయణన్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల ముందు మచిలీపట్నం ముడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ఉన్న శంకర్ నాయక్ డిప్యూటేషన్ పై కొండపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చారు. ఆయనను గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రమ్య కీర్తన మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు బుధవారం తీసుకోనున్నారు.

రాజకీయాలకు అతీతంగా స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 8న జరగబోవు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు (ఎస్ఎంసి) సంబంధించిన ట్రైనింగ్‌ను మండలంలోని చిల్లకల్లులోని ఎంఇఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఎల్.చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 8న ఎలక్షన్ నిర్వహించి పాఠశాల విద్యాభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. కావున ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా మీకు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారంగా 61 పాఠశాలలో ఎన్నికలు నిర్వహించి అదే రోజు సాయంత్రం ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, ఇతర సభ్యులతో కూడిన జాబితాలు ఇవ్వాలని తెలిపారు. దీనికి పర్యవేక్షణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక తహసిల్దార్ మరియు మండల విద్యాశాఖ అధికారి ఉంటారని, అవసరమైతే పోలీసు వారి సహకారం కూడా తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 61 మంది ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వైద్య సర్వేపై జిల్లా అధికారి ఆరా

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న సుహాసిని

ప్రజాశక్తి - గంపలగూడెం : అర్ధరాత్రి సైతం ప్రజా ఆరోగ్యంపై ఎన్టీఆర్ జిల్లా వైద్యాధికారి సుహాసిని ఆరా తీయడం విశేషం. ఒక పనిలో భాగంగా, తిరువూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో పలు అంశాలు పరిశీలించిన ఆమె సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో జ్వర పీడితుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న జ్వర పీడితుల, పిడిపి సర్వేలను వైద్య సిబ్బందిని అడిగి ఆరా తీశారు. ఈ సమయంలోనే దోమల నివారణకు జరిగిన ఫాగింగ్‌ను చూసి తగు సూచనలు చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సుహాసిని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ శృతి, బాబు వలి, రామ్మూర్తి శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, ఎఎన్ఎంలు, ఆషాలు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం చెవిటికల్లులో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఎంఇఒ బి.బాలాజీ సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం, ఉపాధ్యాయుల హాజరు తనిఖీ చేశారు. 85 మంది విద్యార్థులకు గానూ 77 మంది హాజరయ్యారు. 8 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఉపాధ్యాయుల పనితీరు, బోధనా తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు రుచికరమైన భోజనం అందించాలని ఏజన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షాలకే చెరువుల్లా వీధులు

చెరువును తలపిస్తున్న వీధి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి అంతర్గత రహదారులు అధ్వానంగా మారి చెరువులను తలపిస్తున్నాయి. గుంట రోడ్లు వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ 8వ వార్డ్ రైతుపేట డౌన్ ఆదర్శనగర్‌లోని గౌతమ స్కూల్‌డౌన్‌లో వర్షపు నీటితో చెరువును తలపిస్తూ ఇళ్ళ వద్ద కొన్ని ప్రాంతాలు నీరు నిలిచిపోయి ఇబ్బందికరంగా మారిందని స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ 16వ వార్డులో ఖాళీ స్థలాలు మురికి రూపాలుగా మారుతున్నాయి. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోని వైనం నెలకొంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించిపై నిల్వ ఉన్న నీటిని తొలగించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరం మండల నూతన తహశీల్దార్‌గా జిట్టా బాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైలవరం సబ్ బ్రాంచ్ చైర్మన్, ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.శివ హరిప్రసాద్, ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మైలవరం పరిసర ప్రాంతాల్లో అర్హులైన ఇంజినీరింగ్ విద్యార్థులకు నార్త్ సౌత్ ఫౌండేషన్ ద్వారా ఉపకార వేతనాలు అందజేస్తున్నామని తహశీల్దార్‌కు తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై ఆశా వర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి, ది లైవ్ లవ్ లాఫ్ ఫౌండేషన్ మరియు సికె బిర్లా గ్రూప్ వారి సహకారంతో ఇబ్రహీంపట్నం మండలంలో సాంత్వన (కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమం) చేపట్టారు. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి మానసిక ఆరోగ్యం పట్ల మంగళవారం అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల రూరల్ గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఎఎన్ఎంలకు మానసిక ఆరోగ్యం వచ్చే విధానం మానసిక అనారోగ్యం వచ్చినప్పుడు ఏ విధంగా సహాయం తీసుకోవాలి. సహాయం కొరకు ఎవరిని సంప్రదించాలి ఇత్యాది విషయాలు వివరించారు. రోజువారి జీవితంలో ఎదురవుతున్న చిన్న చిన్న ఒత్తిళ్లు అధిగమించి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాన్ని ప్రాజెక్టు కోఆర్డినేటర్ కేశవ వివరించారు. శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం భద్రత కొరకు కలిసికట్టుగా ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందితో పాటు ప్రజలకు అవగాహన కలిగించడానికి వాసవ్య మహిళా మండలి తన వంతు కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల టిడ్కో గృహాలను మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఎన్‌డిఎ కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రాజగోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిదిద్ది టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరలోనే అందజేస్తామని తెలిపారు. 2018లో టిడిపి గవర్నమెంట్‌లో ఈ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, మొత్తం 3,168 ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టామని అన్నారు. 300 స్క్వేర్ ఫీట్ సింగల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు రూ.500లు చెల్లిస్తే మిగతాది స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ చెల్లించాయని తెలిపారు. 365, 430 స్క్వేర్ ఫీట్ లబ్ధిదారులు సుమారు 1600 మంది ఉన్న లబ్ధిదారులు స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో పాటు మ్యాచింగ్ లోన్స్ కూడా తీసుకోవాలని ఇందులో 413 మందికి లోన్ మంజూరైనట్లు మిగతావాళ్ల కూడా తీసుకోవాలన్నారు. గతంలో ఉన్న లబ్ధిదారులు లిస్టు, ఇప్పుడున్న లబ్ధిదారుల లిస్టు తీసుకొని అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, టిడ్కో, ఎల్ అండ్ టి, మెప్మా మరియు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ హర్షం

ప్రజాశక్తి - మైలవరం : ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఎంఆర్‌పిఎస్‌కు అనుకూలంగా ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం స్థానిక బాబు జగజీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు జమలయ్య, కొంగల రామారావు, రత్నం, యోహాను, సూరయ్య, నాగరాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ సేద్యానికి రాయితీ

ప్రజాశక్తి - గంపలగూడెం : 2024 25 వ్యవసాయ సంవత్సరానికి సంబంధించి రైతులకు సూక్ష్మ సేద్య పథకానికి వివిధ రకాల పనిముట్లు సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని స్థానిక హార్టికల్చర్ ఏవో సోహైల్ అహ్మద్ తెలిపారు. ఈ పథకాన్ని పొందాలంటే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అందుకు సంబంధించిన ఆధార్ కార్డుతో పాటు 18 సంవత్సరాల వయసు ఉండాలి, ఎఫ్ఎంబి పట్టాతో పాటు బ్యాంకు పాస్‌బుక్ కలిగి ఉండాలని చెప్పారు. ఈ అర్హతలతో అర్జీ చేసుకోవాలని సహాయ రైతులకు సూచించారు.

ఎల్ఐసి ఆఫీస్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి తిరువూరు శాటిలైట్ కార్యాలయం 16వ వార్షికోత్సవం తిరువూరులో మంగళవారం నిర్వహించారు. ఎల్ఐసి నూజివీడు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ కేక్ కట్ చేసి ఏజెంట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయానికి తిరువూరు శాటిలైట్ బ్రాంచ్ గుండె కాయలాంటిదని సుధాకర్ అన్నారు. నూజివీడు బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించినప్పటి నుంచి కూడా తిరువూరు ఏజెంట్ల నుంచే ఎక్కువ మొత్తంలో బిజినెస్ వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికీ తిరువూరు శాటిలైట్ బ్రాంచ్ అదే వరవడిని కొనసాగిస్తూ వ్యాపారంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని సుధాకర్ పేర్కొన్నారు. డెవలప్మెంట్ ఆఫీ సర్లు ఏజెంట్ మిత్రులు అందరూ సమిష్టిగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి బిజినెస్ పెంచాలని ఎస్‌బిఎం కోరారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఎం.రమేష్, ఏవోలు, ఎం.వెంకటేశ్వర్లు, ఫరీద్ బాబు, డిఒలు, క్లీయాలు ఏజెంట్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సిఆర్‌పిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు కాంప్లెక్స్ సిఆర్‌పి డి.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. విజయవాడ జాక్ అండ్ జిల్ రైల్వే పాఠశాలలో రెండు రోజుల క్రితం జరిగిన ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీ సీఆర్పీడబ్ల్యూఏ) రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు వి.విష్ణువర్ధన రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.నాగేశ్వర రావును ఎంఇఒలు సిహెచ్.పుష్పలత, పి.శ్యాంబాబు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది అభినందించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 35-40 సంవత్సరాల వయసు మధ్యలో ఉంటుంది. మృతుని వివరాలు తెలిస్తే చిల్లకల్లు ఎస్సై 9440796465 లను సంప్రదించాలని కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు హెచ్చరించారు. సిసిఎస్ పోలీసులతో జిల్లా ఎస్‌పి జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంచి పని చేస్తే ప్రశంసిస్తాను, అదే సమయంలో చెడు ప్రవర్తన కలిగిన వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యంగా ఉండవద్దని, అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ నేర నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. రాబరీ, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా నిఘాఏర్పాటు పటిష్టం చేయాలన్నారు.అలాగే పదేపదే నేరాలు చేస్తున్న వారిపై పిడి యాక్ట్ ప్రయోగించి, కట్టడి చేయాలన్నారు. 2024 సంవత్సరంలో క్రైమ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులు ప్రాపర్టీ రికవరీ, నేరస్తులకు శిక్ష పడటంలో చేసిన కషి మొదలైన విషయాలను గూర్చి చర్చించి అధికారులను, సిబ్బందిని అభినందించారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా సమర్థవంతంగా పనిచేసి వంద శాతం రికవరీ రేటును సాధించి బాధితులకు న్యాయం చేసి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జైలు నుండి రిలీజ్ అయిన పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారు కొత్తగా ఏ నేరంలో కూడా పాల్గొనకుండా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. నగర శివారు ప్రాంతాలలో పోలీసుల నిఘా ఉంచి నేరాలు జరగకుండా కష్టపడి పని చేయాలన్నారు. నేరస్తులను గుర్తించడంలో నేరాలు అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్ర ప్రధానమైనది. నేరం జరిగేందుకు అవకాశం ఉన్న ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని. అలాగే సీసీ కెమెరాలు పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ వాడుకలో లేని వాటిని పునరుద్ధరించాలన్నారు. అపార్ట్మెంట్లు, వ్యాపార వాణిజ్య సముదాయాలు, జన సందోహం ఉన్న రద్దీ ప్రదేశాల యందు సీసీ కెమెరాలు అమర్చుకునేలాగా యజమానులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించి నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. కృష్ణాజిల్లాలో గంజాయి ఆనవాళ్లు కనబడకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కట్టడికి కషి చేయాలన్నారు. గంజాయి విక్రేతలు ఎవరైతే ఉన్నారో వారి కదలికలను అనునిత్యం గమనిస్తూ, గంజాయి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగించకుండా చూడటం, గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలు, ఎదురయ్యే దుష్పరిణామాలు గూర్చి ప్రతి విద్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి ఎ.సుభాష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, రమణమ్మ, మోజెస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ జె.వి.రమణ పాల్గొన్నారు.

గన్నవరం అభివృద్ధికి సహకరించాలి

సిఎంను కలిసిన యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: సిఎం చంద్రబాబునాయుడును మంగళవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యర్లగడ్డ వెంకట్రావు సచివాలయంలో కలిశారు. గన్నవరం నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ఐటి కంపెనీల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇప్పటికే మల్లవల్లి గ్రామంలో కంపెనీలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని వారికి తక్కువ ధరకు భూములు అందించాలని విన్నవించారు. ఐటీ కంపెనీల ఏర్పాటుకు చేయూత అందించాలన్నారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలతో పాటు రహదారులు అభివృద్ధికి నిధులు ఇవ్వాలని, గన్నవరం విమానాశ్రయ బాధితులకు న్యాయం చేయాలని, బ్రహ్మయ్యలింగం చెరువును అభివృద్ధి చేయాలని కోరారు. దీనికి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని యార్లగడ్డ తెలిపారు.

వేతనాలు పెంచాలని పంచాయతీ కార్మికుల వినతి

ప్రజాశక్తి-గన్నవరం

పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సిఐటియు విజయవాడ రూరల్ మండల కార్యదర్శి పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు రామవరప్పాడు పంచాయతీ కార్యదర్శికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. కార్మికులకు నూతన వస్త్రాలు అందించాలని, సబ్బులు ఇవ్వాలని, పని వత్తిడి తగ్గించాలని, కార్మికులపై వేధింపులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు కొల్లా ఆనందం కూడా కలిశారు. కార్మికుల వేతనాల పెంపు జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు.

లీగల్ అడ్వైజర్‌గా రాయపూడి

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కోడూరు మండలంలో ఉన్న సొసైటీలకు జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలను లీగల్ అడ్వైజర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా సెంట్రల్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నియామకపత్రాన్ని పంపినట్లు రాయపూడి వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పది మందికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉద్యోగ నిర్వహణలో ఉద్యోగోన్నతులు మరింత బాధ్యత పెంచుతాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారికా అన్నారు. కృష్ణాజిల్లా ప్రజా పరిషత్‌లోని వివిధ కార్యాలయాలలో సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న పది మంది ఉద్యోగులకు మంగళవారం చైర్ పర్సన్ ఉప్పాల హారిక పరిపాలనా అధికారులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అనగా-2021 ఆగస్టు నుండి 2024) వరకు 76 మందికి వివిధ హోదాలలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, సీనియర్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్స్, ఆఫీస్ సబార్డినేట్స్ లుగా పదోన్నతులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కారుణ్య నియామకాలు కింద ఇప్పటివరకు 40 మందికి ఉద్యోగ నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులు చైర్ పర్సన్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈనెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని పోలీస్ కవాతు మైదానంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మైదానంలో అత్యంత ప్రముఖులు, ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారము ప్రత్యేకంగా సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను, ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ప్రసంగం తయారీకి అన్ని ప్రభుత్వ శాఖలు ప్రగతి నివేదికలు వెంటనే పంపాలన్నారు. వేడుకలకు వచ్చే ప్రజల అత్యవసర చికిత్స కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. మైదానంలో అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వేడుకలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు.

పకడ్బందీగా ఈక్రాప్ నమోదు : కలెక్టర్

జిల్లాలో ఈ క్రాప్ నమోదు పకడ్బందీగా నిర్వహించాలని, రైతులు సాగు చేస్తున్న ప్రతి పంట ఈ క్రాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ నుండి తాసిల్దారులు మండల వ్యవసాయ ఉద్యాన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈక్రాప్ నమోదు కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పంట సాయం, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈక్రాప్ డేటా చాలా ముఖ్యం అన్నారు. అందువల్ల ఈ క్రాప్ నమోదు జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలన్నారు. తూతూ మంత్రంగా చేయడం, పంట లేకుండా ఉండని, పండించే పంట బదులు మరో పంట నమోదు, విస్తీర్ణంలో తప్పులు దొర్లితే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. మామిడి వంటి పంటలు సాగు చేస్తున్న భూ యజమానులు వేరే ప్రాంతాల్లో ఉంటారని, వీరికి కూడా ఈక్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందన్నారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ సంబంధించి గత ఏడాది జిల్లాలో 57 వేల వరకు జారీ చేయగా, ఈ ఏడాది 70 వేల లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉందన్నారు. ఈ సమావేశాల్లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవనిగడ్డ ఎస్‌ఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నూతన ఎస్సైగా కొప్పిశెట్టి శ్రీనివాసరావు మంగళవారం విధుల్లో చేరారు. అవనిగడ్డలో విధులు నిర్వహిస్తున్న జి.రమేష్‌బాబును వీఆర్‌కు పంపగా ఆయన స్థానంలో గతంలో అవనిగడ్డ స్టేషన్లోనే పనిచేసిన కొప్పిశెట్టి శ్రీనివాసరావును తిరిగి అవనిగడ్డ ఎస్సైగా నియమించారు. దీనితో మంగళవారం ఆయన స్టేషన్కు వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

వచ్చే నెల 14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో తమ తమ కేసులు పరిష్కరించుకోవలసినదిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఓ ప్రకటనలో తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు మరియు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కోర్టుల పరిధిలో మచిలీపట్నం, విజయవాడ, గుడివాడ, నూజివీడు, నందిగామ, అవనిగడ్డ, కైకలూరు, గన్నవరం, తిరువూరు, జగ్గయ్యపేట, బంటుమిల్లి, మైలవరం, ఉయ్యూరు మరియు మొవ్వ కోర్టుల ఆవరణలో ఈ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహశీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు మండల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.సురేష్‌కుమార్‌ను ఏపీ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీలర్లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అధ్యక్షుడు కాగిత కొండ, మండల సంఘం ప్రతినిధులు రెడ్డిరమణ, మేరుగుమాల యేసుబాబు, బాబి, వీరప్ప, శ్రీదేవి, ప్రసాద్, నాగసుబ్బారావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను కార్డుదారులకు అందజేయాలని తహసిల్దార్ డీలర్లకు సూచించారు.

త్వరలో గుడివాడ-కంకిపాడు రోడ్డు అభివృద్ధి : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ-కంకిపాడు రహదారి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఆర్అండ్‌బి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ అండ్ బి అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఉన్న గుంటలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో వివిధ రహదారుల అభివృద్ధి, మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రత్యేకంగా ఏఎస్ఆర్ కళాశాల నుండి వెంట్రప్రగడ వరకు ఐదు కోట్ల నిధులతో రివిట్ మెంట్‌తో సహా రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. వెంట్రప్రగడ నుండి నందమూరు వరకు రహదారి మరమ్మతులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు.ప్రస్తుత వర్షాకాలం దష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ప్రధాన రహదారుల్లో గోతులను పూడుస్తూ చిన్నపాటి మరమ్మత్తులు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి శాఖ ఇఇ శ్రీనివాసరావు, డిఇ కామేశ్వరరావు, పలువురు ఎఇ లు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు ఎస్‌ఐగా అర్జునరాజు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: తోట్లవల్లూరు ఎస్ఐగా ఎం.అర్జున రాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన పి.విశ్వనాథ్‌ను వీఆర్‌కు పంపించారు. దీంతో మచిలీపట్నం పిసిఆర్ లో పనిచేసే అర్జున రాజును తోట్లవల్లూరు ఎస్సైగా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

జవహర్ నవోదయకు అభిరామ్ ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు: జవహర్ నవోదయ స్కూల్ తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి అమరవాణి స్కూల్‌కు చెందిన హృదయ్ అభిరామ్ ఎంపికయ్యాడు. ఈసందర్భంగా స్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు అభినందించారు. కృషి, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకుని పేరుప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు. స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది అభిరామ్‌ను అభినందించారు.

ఆగ్రాలో పోటీలకు జూపూడి క్రీడాకారిణి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ జాతీయ పోటీలకు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం లభించింది. ఆగ్రాలో జరిగే పోటీలకు జూపూడి క్రీడాకారిణి ఎంపిక అయ్యారు. ఆగస్టు 3, 4 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి ట్రైక్వాండో పోటీలో జూపూడి గ్రామానికి చెందిన కలతోటి రమేష్ బాబు కుమార్తె, క్రీడాకారిణి కలతోటి దామిని మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి విజయం సాధించడంతో క్రీడాధికారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక చేశారు. దామిని విజయవాడలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుతోంది. ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న అంకమ్మరావు కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన దామినినీ ఉపాధ్యాయులు, గ్రామస్తులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. జాతీయ పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబర్చి గ్రామంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న దివెల్ల శ్రీనివాసరావుకు పిహెచ్‌డి ప్రధానమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వడ్డేశ్వరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎఫిషియన్ట్ స్ట్రాటజీస్ ఫర్ మినింగ్ ఫ్రీక్వెంట్ ఐటమ్సెట్స్ హౌసింగ్ ఇంప్రూవ్డ్ అప్రియరి హైబ్రిడ్ అండ్ ఈఒబా ట్రాన్సన్సికల్ డేటా అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన ఫ్రీక్వెంట్ ఐటమ్ సెట్స్ను లార్జ్ డేటా బేస్ నుండి చాలా రకాలుగా ఎలా మైనింగ్ చేయాలో విశదీకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాసరావును అభినందించారు.

మిత్రుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - గంపలగూడెం : అన్ని రెడ్డిగూడెం ఎబిఎం ఉన్నత పాఠశాలలో 2000-21 విద్యా సంవత్సరానికి సంబంధించి, పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పానెం సురేష్ (38) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తిరువూరు మండలం రోలూపడి గ్రామానికి చెందిన మృతునికి భార్య, ఇద్దరు, పిల్లలు కాగా, ఈ నేపథ్యంలో మిత్ర బృందం రూ.20వేలు సమకూర్చి ఆన్లైన్ ద్వారా సదరు కుటుంబానికి అందజేశారు.

చింతలపూడి ప్రాజెక్టుకు కొనసాగుతున్న నీటి ప్రవాహం

జగ్గయ్యపేట : పులిచింతల ప్రాజెక్టుకు భారీగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుండటంతో పులిచింతల ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఇంకా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండడంతో ప్రాజెక్టు అధికారులు 3 రేడియల్ గేట్లు 2 మీటర్లు, ఒక గేటు 2.5 మీటర్లు ఎత్తి కిందకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 6.7254 టిఎంసిలుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 130.411 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో 30,388 క్యూసెక్కులు కాగా, ప్రాజెక్టు రేడియల్ గేట్ల ద్వారా 26,083 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తతో ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

తొలకరితో ఆశలు... వర్షాలతో అడియాశలు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో పలు గ్రామాల్లో పెసర పంట సాగుచేసిన రైతులపై ప్రకృతి విశ్వరూపం చూపించడంతో పెసర రైతులు ఆర్థికంగా అప్పుల ఊబిలో కూలిపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీటి పర్యంతమవుతున్నారు. పంట చేతికి అందే దశలో అధిక వర్షాలు దానికి తోడు తెగుళ్లు వ్యాపించడంతో పంటను తొలగిస్తున్నారు.

నందిగామ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ముఖ్యంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో అధికంగా పెసర పంటను రైతులు సుమారు 11 వేల ఎకరాలకు పైగా సాగు చేపట్టారు. తొలకరి పంటపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకొని సాగు చేపట్టినప్పటికీ ప్రకృతి వారికి శాపంగా మారింది.

అధిక కౌలుకు పంటల సాగు

గడచిన 20 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పెసర పంట పూత పిందె రాలిపోయింది. దీనికి తోడు వర్షం ప్రభావంతో తెగుళ్ళ వ్యాపించడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో తమ పంటను రోటవేటర్లతో తొలగిస్తున్నారు. జుజ్జూరు గ్రామంలో అధిక వర్షాల కారణంగా పూత పిందె పూర్తిగా రాలిపోవడంతో పెసర పంటను తొలగిస్తున్నామని రైతు షేక్ జాఫర్ కన్నీటి పర్యంతం తెలిపాడు. ఈ ఘటనపై వ్యవసా య శాఖ అధికారి గింజలు రమేష్‌ను వివరణ అడుగ్గా పెసర రైతుల పరిస్థితి ఉన్నతాధికారులకు నివేదికలు పంపా మని వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు.

ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలి : షేక్ జాఫర్ పెసర రైతు జుజ్జూరు

'నేను గ్రామంలో ఎనిమిది ఎకరాలు 18 వేలకు ఎకరం కౌలుకు తీసుకొని పెసర సాగు చేశాను. ఇప్పటికీ 2 లక్షల పైగా ఖర్చయింది. అధిక వర్షాల కారణంగా పంట చేతికందే దశలో అధిక వర్షాల కారణంగా పూత పింద రాలిపోయింది. దీనికి తోడు తెగుళ్ల వ్యాపించడంతో పంటను రోటవేటర్‌తో తొలగిస్తున్నాను. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి'

ప్రజాశక్తి - కంచికచర్ల : తొలకరిలో అధిక వర్షాలకు అపరాల పంటలకు తోడు, పత్తి పంటకు సైతం తీవ్ర నష్టం వాటిల్లింది. గడచిన రెండు వారాల క్రితం ముసురు పట్టి తెరపిలేకుండా వర్షాలు కురవటంతో పొలాల్లో నీరు నిలబడి కొంత దెబ్బతిన్నాయి.

ఎర్రబారిన పత్తి, పక్కన కాపుకురాని మొక్కజొన్న

కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో ఈ ఏడాది 6 వేల ఎకరాల్లో పెసర, 5వేల ఎకరాల్లో మొక్కజొన్న, 10 వేల ఎకరాల్లో పత్తి పంట సాగయింది. ముఖ్యంగా మొక్కలు మొలిచి ఎదుగుతున్న దశలో 15 రోజుల పాటు కురిసిన వర్షాలకు పంటలకు తెగుళ్ల సోకాయి, పెసరకు నల్లి తెగులు, పసుపుపచ్చ తెగులు సోకింది. దీనికి తోడు పంటల్లో దట్టంగా కలుపు పెరిగింది. 4 రోజులుగా ఎండ తీవ్రంగా కాశినా పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టినా తెగుళ్ల బారి నుండి కాపాడుకోలేకపోయారు. ప్రస్తుతం పెసర పూత, పిందె దశలో ఉంది. తెగుళ్లకు పూత పిందె ఆగటంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో సోమవారం రాత్రి నుండి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. మంగళవారం ఉదయానికి కంచికచర్లలో 35.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పగలంతా జల్లు కురుస్తునే ఉంది. మళ్లీ ముసురుపట్టటంతో పెసరలో పూత, పిందె రాలుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో పదిరోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటే పెసర కాపుకు వచ్చేదని రైతులు అంటున్నారు. మొక్కజొన్న కూడా కాపుకు రాలేదని రైతులు పేర్కొన్నారు. లేత దశలో ఉన్న పత్తి ఎదుగుదల లోపించి మొక్కలు ఎర్రబారుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రక్త నాళాల సమస్యను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక శాతం రక్తనాళాల సమస్య ఏర్పడుతుందని దానిని అశ్రద్ధ చేస్తే ప్రాణాంతకంగా మారుతుందని డాక్టర్ గుత్తికొండ శ్రీహర్ష తెలిపారు. జాతీయ వ్యాస్క్యులర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కస్తూరి బాయి పేటలోని హర్ష వ్యాస్క్యులర్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరంతోపాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి మందులు పంపిణీ చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆసుపత్రి వైద్యులు శ్రీ హర్ష గుత్తికొండ వివరించారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో ఎక్కువగా రక్తనాళాల సమస్య ఏర్పడుతోందని దానిపై ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అవగాహన అవసరం అన్నారు. ఎక్కువగా షుగర్ ఉన్న వ్యక్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా పూర్తిగా ఆ భాగం మొత్తం కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. 100 శాతం షుగర్ పేషంట్స్‌లో 7.5 శాతం తమ కాళ్ళు పోగొట్టుకున్న సందర్భాలున్నాయని అన్నారు. షుగర్ వల్లనే ఎందుకు ఇలా జరుగుతుంది ప్రతి ఒక్కరిలోనూ అవగాహన ఉండాలని.... షుగర్ ఎక్కువ అయితే రక్త నాళాలు పూర్తిగా పాడయ్యే అవకాశాలు ఉంటాయని చెప్పారు. రక్త ప్రసరణపై వైద్యుల వద్ద తగిన సూచనలు తీసుకోవాలని సూచించారు. సరైన సమయంలో వైద్యం అందించకపోతే పూర్తిగా ఆ భాగంతో పాటు ఇతర భాగాలపై కూడా ప్రభావం చూపే అవకాశం కూడా ఉంటుందన్నారు. చిన్న గాయం ఏర్పడినా అశ్రద్ధ చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని చెప్పారు. ఆధునిక శస్త్ర చికిత్స, ప్రత్యేక వైద్య విధానం ద్వారా ఈ సమస్యను తుది దశలోనే పరిష్కరించవచ్చని అన్నారు. కాళ్ళు పోయినా వారు ఆర్థికంగా కూడా నష్టపోవడమే కాక... జీవిత కాలం కూడా తగ్గిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ ప్రఫుల్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

ఆకట్టుకున్న చేనేత వస్త్రధారణ పోటీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతీయజనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనితా శ్రీనివాసన్ ఆదేశాల మేరకు బిజెపి రాష్ట్ర మోర్చా అధ్యక్షులు నిర్మలా కిషోర్ పిలుపు మేరకు ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా అధ్వర్యంలో ఈనెల 7వ తేదీ బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వన్‌టౌన్ గాంధీజీ మున్సిపల్ కళాశాలలో చేనేత వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పలువురు మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల విద్యార్థినులకు చేనేత వస్త్రాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ మున్సిపల్ కళాశాల చైర్మన్ కొత్తమాసు పిచ్చయ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యర్రా సునితా, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాళ్ళు చిగురుపాటి లక్ష్మి, సుజాత జిల్లా ఉపాధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు సాయి మరియు శాంతి, బుల్లబ్బాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రధారణ పోటీల్లో పాల్గొన్న పలువురు మహిళలతో నిర్వాహకులు

సాంకేతిక పరిజ్ఞానంతో అకౌంట్స్‌లో పారదర్శకత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అక్కౌంట్స్‌లో మరింత పారదర్శకత లభిస్తుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజనెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఏ.కనకదుర్గ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఏ రోల్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్ ఇన్ అక్కౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఏ.కనకదుర్గ మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో ప్రతి రంగంలోనూ కంప్యూటర్స్ వినియోగం అనివార్యమన్నారు. ఆ క్రమంలో నేడు మరింత ఆధునాతనంగా అందుబాటులోకి వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ వలన అకౌంట్స్ రంగంలో మరింత వేగం చోటు చేసుకుంటుందన్నారు. విశ్లేషన్, త్వరతగతిన సమాచార మార్పిడి జరగటానికి అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అధ్యక్షత వహించారు. విభాగాధిపతి హేమంత్, అధ్యాపకులు కే. ప్రకాష్, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.